## పరీక్షలు పకడ్బందీగా
# నిర్వహించేందుకు చర్యలు

**- ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**




**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం తెలిపారు. రంపచోడవరం ఐటీడీఎ కార్యాలయంలోఅన్ని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన ప్రధాన ఉపాధ్యాయులు, పదీతరగతి పరీక్షాల చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంట్ అధికారులతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం, అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు, ఏజెన్సీ డీఈవో

- తరువాయి 2లో..

## రేషన్ బియ్యం అక్రమ రవాణా దోషులను
# కఠినంగా శిక్షించాలి

**- శాసనసభలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**




**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పేదవాడికి అందవలిసిన రేషన్ బియ్యాన్ని కాకినాడను కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు అక్రమంగా తరలించిన దోషులను కఠినంగా శిక్షించాలని కాకినాడసిటీ శాసనసభ్యులువనమాడి కొండబాబు గురువారం శాసనసభలో ప్రశ్నోత్తర సమయంలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ పేదవాడికి అందవలసిన రేషన్ బియ్యాన్ని గత వైసిపి ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి, కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కలిసి లక్షల టన్నుల బియ్యాన్ని కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు తరలించి వేలకోట్ల రూపాయలను ప్రభుత్వ ప్రజాధనాన్ని దోచుకున్నారని, సివిల్ సప్లై చైర్మన్, రైస్ మిల్లర్స్అసోసియేషన్ అధ్యక్షులుగా తన కుటుంబ సభ్యులనే పెట్టుకుని మానస క్వాలిటీ ఎంటర్ప్రైజెస్ ద్వారా రేషన్ బియ్యంను ఇతర దేశాలకు తరలించారని,ప్రతిపక్షపార్టీగా ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన గత పాలకులు స్పందించలేదని, తూతూ మంత్రముగా కింద స్థాయిలో కొంతమంది వ్యక్తులపై కేసులు నమోదు చేసి జగన్ రెడ్డికి ద్వారంపూడి దోపిడీకి గత పాలకులు అధికారులు సహకరించారని, కాబట్టి గత వైసిపి ఐదేళ్ల పాలనలో కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు తరలించిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కుంభకోణంపై దర్యాప్తు చేపట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పౌరు సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ బియ్యం అక్రమ రవాణాని పూర్తిగా అరికట్టడం జరిగిందని, గత పాలకులు చేసిన రేషన్ బియ్యం అక్రమ రవాణాపై లోతుగా దర్యాప్తు చేపట్టి దోషులను త్వరలోనే శిక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు.



## మహిళలు ఎముకల పటుత్వ పరీక్షలు తప్పనిసరిగా
# చేయించుకోవాలి

- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా ఉచితం బోన్స్ డెన్సిటీ టెస్ట్
- జిజిహెచ్‌లో 200 మందికి ఉచితంగా బోన్స్ డెన్సిటీ టెస్ట్, నెఫ్రో ప్లస్ రక్త క్రియాటివ్ పరీక్షలు
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రతి మహిళ ఎముకల పటుత్వ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా కలె క్టర్ పి.ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానికప్రభుత్వ బోధనా సామాన్య ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవవారోత్సవాలను పురస్కరించుకుని సిఎస్ఆర్ కార్యకలాపలలో భాగంగా ఉచిత

- తరువాయి 2లో..





## బీచ్ సుందరీకరణ
# పనులు పూర్తిచేయండి

**- అధికారులకు కలెక్టర్ షాన్మోహన్ ఆదేశాలు**

**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** కాకినాడ ఎన్టీఆర్ బీచ్ సుందరీకరణ పనులు నెలరోజుల్లో పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

గురువారం కాకినాడ రూరల్ సూర్యాపేట–ఎన్టీఆర్ బీచ్‌లో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్..పర్యాటక, కాకినాడ నగరపాలక సంస్థ, పంచాయతీ, కుడా తదితర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. కాకినాడసముద్రతీర ప్రాంతంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలు, బీచ్ క్లీనింగ్,నూతనంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యకలాపాల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీచ్ ప్రదేశాలలో నిర్వహిస్తున్న క్లీనింగ్ పనులు సవ్యంగా లేకపోవడంపై జిల్లా కలెక్టర్ ఈసందర్భంగా సంబంధిత అధికారులు, ఓ&ఎమ్ ఆపరేటర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీచ్ ప్రాంతానికి వచ్చే సందర్శకులు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించేందుకు అనువుగా బీచ్ పరిసరాలను

- తరువాయి 2లో..

# పెట్టుబడులకు ఏపీ భేష్

**- వివిధ దేశాల ప్రతినిధులకు ఆహ్వానం పలికిన మంత్రి కందుల దుర్గేష్**

**-ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టాలని ఐటీబీ బెర్లిన్ -2025 సదస్సులో కోరిన మంత్రి దుర్గేష్**

**- ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ**





**అమరావతి,మేజర్‌న్యూస్ :** ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టాలని ఐటీబీ బెర్లిన్ –2025 సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కోరారు. ఏపీపర్యాటకం పెట్టుబడులకు అనుకూలమని మంత్రి దుర్గేష్ జర్మనీ పర్యటనలో వెల్లడించారు. భారతదేశంలో మరేరాష్ట్రానికి లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో జల,రోడ్డు, వాయు రవాణా సౌకర్యాలతో పాటు అందమైన సహజ సిద్ధ ప్రకృతి ప్రదేశాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి దుర్గేష్ అన్నారు. మూడో రోజు జర్మనీ పర్యటనలో భాగంగా గురువారం బెర్లిన్ సదస్సులో ఏర్పాటు చేసిన ఏపీ స్టాల్ వద్ద మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట వివిధ దేశాల ప్రతినిధులకురాష్ట్ర పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. నూతన పర్యాటక పాలసీ, రాష్ట్ర పర్యాటక ప్రాంతాల సమగ్ర సమాచారాన్ని తెలిపే పుస్తకాలను విదేశీ ప్రతినిధులకు

- తరువాయి 2లో..

### మహిళలు ఎముకల పటుత్వ పరీక్షలు

# తప్పనిసరిగా చేయించుకోవాలి

మొదటిపేజీ తరువాయి

బోన్స్ డెన్సిటీ టెస్ట్, నెఫ్రో ఫ్లస్ రక్త క్రియా టివ్ పరీక్షల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి హాజరైప్రారంభించారు. ఈ సందర్భం గా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా సన్‌ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో జిజిహెచ్‌లో ఉచితంగా 200 మంది మహిళలకు బోన్స్ డెన్సిటీ టెస్ట్, నెఫ్రో ఫ్లస్ క్రియాటివ్ రక్త పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా కిడ్నీకి సంబంధించిన పరీక్షలు, ఎముకల పటుత్వానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు వారి ఇళ్లల్లో అధికంగా శ్రమ పడుతుంటారని, వారి కుటుంబం ఆరోగ్యం కోసం ఆలోచన చెయడంపై ఉన్న శ్రద్దావారిఆరోగ్య విషయంలో చూపరు అన్నది వాస్తవం అన్నారు. కాబట్టి ఎముకలు బలహీనంగా ఉన్నాయో లేదో తెలుసు కోవడానికి ఎముకల పట్టుత్వ పరీక్షలు తప్పని సరిగా చేయించు కోవాలని కలక్టర్ కోరారు. ఎముక పగుళ్ల ప్రమాదాన్ని అంచనా వేయడానికి, ఎముకలకు నష్టం కలిగించే ఇతర వైద్య సంబంధ పరిస్థితులను ముందస్తుగా గుర్తించడానికి ఈపరీక్షల్లో ఉపయోగపడుతుం దని తెలిపారు. 65 సంవ త్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారు, లేదా బోలు ఎముకల వ్యాధి యొక్క కుటుంబ చరిత్ర ఉన్నవారు తప్పనిసరిగా ఎముకల పటుత్వనికి చెందిన ఇటువంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎమ్ లక్ష్మీ సూర్య ప్రభ మాట్లాడుతూ, సన్ ఫార్మా కంపెనీఆధ్వర్యంలో ఉచితంగా ఎముకుల పటుత్వ, కిడ్నీపరీక్షలను నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఆసుపత్రిలోని వైద్యులకు, సిబ్బందికి, రోగులకు ఉచితంగా పరీక్షలను చేసినట్లు తెలిపారు. పరీక్ష నివేదిక ప్రకారం మందులు, ఇతర సూచనలు చెయ్యడం జరుగుతుందని తెలిపారు.

మహిళలో శారీరక ఆరోగ్యం, వయస్సు రీత్యా ఎముకులు పటుత్వం కోల్పోవడం జరుగుతుందని, ముందుగా వాటిని గుర్తించి చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎం ఈ, హాస్పిటల్ సూపరిం టెండెంట్, ఎం. లక్ష్మిసూర్యప్రభ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, హాస్పిటల్స్ డి. సి హెచ్, ఎన్.పీ పద్మశ్రీ రాణి, సన్ ఫార్మా కి సంబంధించిన మేనేజర్, ఏ ఆనంద్ బాబు, సన్ ఫార్మా మేనేజర్, వి.నాగ గణేష్, మార్కెటింగ్ ఎగ్జిక్యూ టివ్, వి.దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### పరీక్షలు పకడ్బందీగా

## నిర్వహించేందుకు చర్యలు

మొదటిపేజీ తరువాయి

వై.మల్లేశ్వరరావు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ 2025 పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు ఎక్కడికక్కడ పరీక్ష కేంద్రాలలో లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. మార్చి 17న తెలుగు, మార్చి 19న హిందీ, మార్చి 21న ఇంగ్లీష్, మార్చి 22న సంస్కృత, మార్చి 24న లెక్కలు, మార్చి 26న ఫిజికల్ సైన్స్, మార్చి 28న బయాలజీ సైన్స్, మార్చి 29న ఒకేషనల్ కోర్స్, మార్చి 31న సోషల్ స్టడీస్ పరీక్షలు ఈనెల 17వ తారీకు నుండి ఈనెల 31వ తారీకు వరకు ప్రతిరోజు ఉదయం 9 30 గంటల నుండి 12 45 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని అన్ని పరీక్ష కేంద్రాలకు పదవ తరగతి పరీక్షలు రాసే అభ్యర్థులు పావుగంట ముందు పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రశాంతంగా పకడ్బందీగా పరీక్షలు రాసే విధంగా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో టెన్త్ క్లాస్ ఎగ్జామినేషన్ అసిస్టెంట్ కమిషనర్ శశి కుమార్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయ భాస్కర్, డిఆర్‌పి రత్నరాజు, మండల విద్యాశాఖ అధికారి యం.సత్యనారాయణ, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, అన్ని పాఠశాలలకు సంబంధించిన ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్

**– రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కారం**

**– మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ఏ.వాసంతి**

**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** మార్చ్ 8వ తేదీన పిఠాపురం పట్టణంలో 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టు కాంప్లెక్స్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఏ.వాసంతి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలో భాగంగా విచారణలో ఉన్న కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకొనే వీలు కక్షిదారులకు కల్పించబడుతుందని ఆమె సూచించారు. కావున కక్షిదారులు ఈ యొక్క సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజీ పడతగినటువంటి సివిల్, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్సు కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, కుటుంబ తగాదాలుకు సంభందించిన కేసులు, అలాగే పీఎల్సీ కేసులు ఈ జాతీయ లోక్ అదాలతో పరిష్కరించుకొని తమ యొక్క విలువైన సమయాన్ని, డబ్బుని వృధాకాకుండా సత్వర న్యాయం పొందగలరని ఆశిస్తున్నట్లు ఆమె మీడియా పూర్వకంగా కోరారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**లింగపాలెం,మేజర్‌న్యూస్ :** లింగపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో పేకాటస్థావరంపైన పోలీసులు దాడి చేశారు. నగదు లేకుండా కాయిన్‌తో ఆట కొనసాగిస్తున్న పేకాట రాయుళ్ళ ఐదుగురు వ్యక్తులు, వారి వద్ద నుండి 1600 నగదు స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసిన ధర్మాజీగూడెం పోలీసులు.

## వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై పోలీసులకు ఫిర్యాదు

పాలకొల్లు,మేజరన్యూస్: భారతీయ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో పాలకొల్లు పోలీస్ స్టేషన్ నందు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌పై వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆయనఅనుచిత వ్యాఖ్యలకు నిరసనగా,పోలీస్ స్టేషన్ టౌన్ ఎస్ఐ పృథ్వికి ఫిర్యాదు చేశారు. గత నెల 24న దువ్వాడ శ్రీనివాస్ మీడియా సమావేశం పెట్టి పవన్ కళ్యాణ్ పై అసత్య ఆరోపణలు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి నెలకు 50 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు అందుకనే పవన్ కళ్యాణ్ నోరు విప్పడం లేదని, 50 కోట్లకు అమ్ముడుపోయిన దిక్కుమాలిన పవన్ కళ్యాణ్ అని జనసైనికులు ఒక సైకోలని రకరకాల మాటలు అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ కాపుసేవా సమితి జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు (కన్నా) , జాతీయ మహిళా అధ్యక్షురాలు వన్నెం రెడ్డి భవాని, పాలకొల్లు నియోజకవర్గం అధ్యక్షులు పినిశెట్టి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కొమ్ముల దినేష్, ఉపాధ్యక్షులు నేదునూరి నరసింహారావు,పోడూరు మండల అధ్యక్షులు మానేపల్లి శ్రీధర్ ,ఎలమంచిలి మండలం అధ్యక్షులు కాసా గణపతి ,రాష్ట్ర క్రమశిక్షణకమిటీ కన్వీనర్ సుంకర గణేష్ పాల్గొన్నారు.

## సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

**లింగపాలెం,మేజర్ న్యూస్:** మండల పరిధిలో తోచిలక రాయుడుపాలెం,కొణిజర్ల గ్రామ పంచాయతీలను గురువారం మండల విస్తరణాధికారి జెఎం రత్న మోజెస్ సందర్శించారు. ఆయా పంచాయతీల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణను పరిశీలించారు. తోచలక రాయుడు పాలెంలో సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది పనితీరును,రికార్డులను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల గురించి తెలుసుకున్నారు.

## తన కుమారుడి మృతికి పోలీసులే కారణం: తల్లి ఆరోపణ

ఏలూరు,మేజర్‌న్యూస్ : తమ బిడ్డను పోలీసులే చంపేశా రంటూ కుటుంబ సభ్యులు ఆరో పించారు. ఏలూరులోని తంగె ళ్ళమూడిలో బంగారు యశ్వ ంత్ అనే యువకుడు అనుమా నాస్పద స్థితిలో మృతి చెందాడు. సిసిఎస్ పోలీసులు వల్లే తమ కుమారుడు మృతి చెందాడని ఆరోపిస్తూ జిల్లా ఆస్పత్రి వద్ద బంధువులు ఆందోళన నిర్వహించారు. ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో మృతుడు యశ్వంత్‌ను గత మూడు రోజుల క్రితం అదుపులోకి తీసుకున్న సిసిఎస్ పోలీసులు. కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసిసిసిఎస్ పోలీసులు చిత్రహింసల కు గురి చేశారని బాధిత బంధువులు ఆరోపించారు. పోలీసులు దాడి చేయడం వల్లే తన కుమారుడు మృతి చెందాడని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నందమూరి. గంగాధర రావు (44) కొల్లూవారిగూడెం గ్రామం టి.నర్సాపురం మండలం వ్యక్తి ఏలూరులోని కొత్త బస్టాండ్ వెనుక రైలు పట్టాలు దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీ కొని మృతి చెందాడు. ఏలూరు రైల్వే ఎస్ఐ సైమన్ కేసు నమోదు స్థానికి ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టు మార్టం నిర్వహించిన అనంతరం మృత దేహంను మృతుని రక్త బంధువులకు అప్పగించారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ కె.వెట్రిసెల్వి మొక్కలు నాటారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానని పురస్కరించుకొని నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఆడపిల్లలు కలిగిన మహిళా అధికారులచే మొక్కలు నాటించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. మొక్కలు నాటి పెంచడం వల్ల ఆక్సిజన్ సమృద్ధిగా అందుతుందన్నారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి పి. శారద, పౌర సరఫరాల సంస్థ డిఎం వి. శ్రీలక్ష్మి, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, డిఎంహెచ్ఓ ఆర్. మాలిని, డిసిపివో డా.సూర్యచక్రవేణి, డ్వామా ఎపిడి శ్రీదేవి, ఐసిడిఎస్ విస్తరణ అధికారి మల్లిక తోపాటు కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, మత్స్యశాఖ జెడి నాగలింగాచార్యులు, వివిధ శాఖల్లోని మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

### బీచ్ సుందరీకరణ

## పనులు పూర్తిచేయండి

మొదటిపేజీ తరువాయి

ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ బీచ్ సుందరీకరణ, పరిసరాలు శుభ్రంగా ఉంచడం వంటి పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అధికారులు మరింత దృష్టి సారించి నెల రోజుల్లో పనులను పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సముద్ర తీర ప్రాంతాల అభివృద్ధి పనులు చేపట్టిందని ఆయన తెలిపారు. కాకినాడ బీచ్ పార్క్ కు వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్లాస్టిక్, తూటు, ఇతర పిచ్చిమొక్కలు తొలగించి క్లీన్ అండ్ గ్రీన్‌గా బీచ్ పార్క్ ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ట్రైనీ ఐపీఎస్ సుస్మిత, కాకినాడ నగరపాలక సంస్థ ఎస్ఈ కామేశ్వరరావు, జిల్లా పర్యాటకశాఖ అధికారి పసుపులేటి పోశయ్య, అసిస్టెంట్ టూరిజం అధికారి వి.త్రిమూర్తులు, ఏపీటీడీసీ ఏఈ వెంకటేష్, కుడా ఈఈ రామారావు, జిల్లా పంచాయతీ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెట్టుబడులకు ఏపీ భేష్

మొదటిపేజీ తరువాయి

పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మడ అడవులు,సుదీర్ఘ సముద్ర తీరం, చారిత్రాత్మకప్రదేశాలు,కోటలు,దట్టమైన అడవులు, ఎత్తైన కొండలు, చల్లని ప్రదేశాలు,సజీవనదులు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ప్రఖ్యాతి పొందిన బౌద్ధారామాలు సహా రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలుచాలా ఉన్నా యని మంత్రిదుర్గేష్ పారిశ్రామికవేత్తలకు తెలిపారు. అంతేగాక సంస్కృతీ సాంప్రదాయాలకు తమ ప్రాంతంలో పెద్దపీట వేస్తామన్నారు. పర్యాటక ప్రాంతాల్లో లగ్జరీ రిసార్ట్స్, వెల్‌నెస్ సెంటర్స్, బహుళ అంతస్తు హోటళ్లు, విభిన్న పర్యాటకానికి, అంతర్జాతీయ ప్రమాణాలతోకూడిన మౌలిక వసతులకు పెద్దపీట వేయాలని తమ ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. ఈక్రమంలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని చెబుతూ నూతన పర్యాటక పాలసీ విధి విధానాలు, ఇన్వెస్టర్లకు అందించే రాయితీల వివరాలు వెల్లడించి ఏపీపర్యాటకరంగంలో పెట్టుబడులను ఆహ్వానిం చారు. పెట్టుబడులకు ఇదేసరైన సమయమని తమ ప్రభుత్వంతో భాగస్వామ్యమై ముందుకు వెళ్దామనికోరారు. ఇన్వెస్టర్లకు అన్ని విధాలఅనువైన వాతావరణం ఏపీలో ఉందన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కోరారు.

# పెట్టుబడులకు ఏపీ భేష్

- వివిధ దేశాల ప్రతినిధులకు ఆహ్వానం పలికిన మంత్రి కందుల దుర్గేష్
- ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టాలని ఐటీబీ బెర్లిన్ -2025 సదస్సులో కోరిన మంత్రి దుర్గేష్
- ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ
- పెట్టుబడులకు ఇదే సరైన సమయమని తెలిపి నూతన ఆవిష్కరణలను పారిశ్రామికవేత్తలకు స్పష్టంగా వివరించిన మంత్రి దుర్గేష్
- నూతన పర్యాటక పాలసీ, రాష్ట్ర పర్యాటక ప్రాంతాల సమగ్ర సమాచారాన్ని తెలిపే పుస్తకాలను విదేశీ ప్రతినిధులకు పంపిణీ చేసిన మంత్రి దుర్గేష్
- మూడో రోజు జర్మనీ పర్యటనలో బిజీ బిజీగా మంత్రి దుర్గేష్ బృందం



**అమరావతి,మేజర్‌న్యూస్ :**ఏపీ పర్యాటకం పెట్టుబడులకు అనుకూలమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ జర్మనీ పర్యటనలో వెల్లడించారు. భారతదేశంలో మరే రాష్ట్రానికి లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో జల, రోడ్డు,వాయు రవాణా సౌకర్యాలతో పాటు అందమైన సహజ సిద్ధ ప్రకృతి ప్రదేశాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి దుర్గేష్ అన్నారు.మూడో రోజు జర్మనీ పర్యటనలో భాగంగా గురువారం బెర్లిన్ సదస్సులో ఏర్పాటు చేసిన ఏపీ స్టాల్ వద్ద మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట వివిధ దేశాల ప్రతినిధులకు రాష్ట్ర పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. నూతన పర్యాటక పాలసీ, రాష్ట్ర పర్యాటక ప్రాంతాల సమగ్ర సమాచారాన్ని తెలిపే పుస్తకాలను విదేశీ ప్రతినిధులకు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో మడ అడవులు, సుదీర్ఘ సముద్ర తీరం, చారిత్రాత్మక ప్రదేశాలు, కోటలు, దట్టమైన అడవులు, ఎత్తైన కొండలు, చల్లని ప్రదేశాలు, సజీవ నదులు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, ప్రఖ్యాతి పొందిన బౌద్ధారామాలు సహా రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలు చాలా ఉన్నాయని మంత్రి దుర్గేష్ పారిశ్రామికవేత్తలకు తెలిపారు. అంతేగాక సంస్కృతీ సాంప్రదాయాలకు తమ ప్రాంతంలో పెద్దపీట వేస్తామన్నారు. పర్యాటక ప్రాంతాల్లో లగ్జరీ రిసార్ట్స్, వెల్ నెస్ సెంటర్స్, బహుళ అంతస్తు హెూటళ్లు, విభిన్న పర్యాటకానికి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులకు పెద్దపీట వేయాలని తమ ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హెూదా కల్పించామని చెబుతూ నూతన పర్యాటక పాలసీ విధి విధానాలు, ఇన్వెస్టర్లకు అందించే రాయితీల వివరాలు వెల్లడించి ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆహ్వానించారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయమని తమ ప్రభుత్వంతో భాగస్వామ్యమై ముందుకు వెళ్దామని కోరారు.ఇన్వెస్టర్లకు అన్ని విధాల అనువైన వాతావరణం ఏపీలో ఉందన్నారు.ఏపీలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కోరారు.

## విశాఖలో ఏప్రిల్ 30న ఉచిత సామూహిక ఉపనయనాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనం సభ్యుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 30న విశాఖ పట్నంలో ఉచిత సామూహిక ఉపన యన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షులు కె.వి.నరసింహారావు, కార్యదర్శి చిలుకూరి ముఖ్య ప్రాణారావు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అక్షయ తృతీయ శుభ పర్వదిన సందర్భంగా త్రీ మతస్థ బ్రాహ్మణ కుటుంబ సభ్యులకు విశేష కార్యక్రమం ఒక వరంగా ఉంటుందని వారి ప్రస్తావించారు. శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధానంలో ఉచిత ఉపనయన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. మీ ఇంటి పేరు, గోత్రం, మరియు శాఖ వివరాలను ముందుగా తెలియపరచాల్సిందిగా వారు సూచించారు. 30వ తారీఖు ఉదయం 7:30 కల్లా విశాఖ రాఘవేంద్రస్వామి మఠ ప్రాంగణంలో హాజరు కావాలని తెలిపారు. మధ్వ సంఘ సభ్యులను సంప్రదించవలసిందిగా కోరారు. ఇతర వివరాలకు ముఖ్య ప్రాణారావు 90101 72876, నరసింహారావు 94401 05108 లో సంప్రదించాల్సిందిగా కోరారు.

## మత్స్యకారులకు కేటాయించిన నిధులను అభివృద్ధికి ఉపయోగించాలి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి బడ్జెట్లో కేటాయించిన 54 కోట్ల రూపాయలను మత్స్యకార సంఘాల అభివృద్ధికి, వారి సంక్షేమానికి వినియోగించాలని మత్స్యకార సంఘ నాయకులు కోరారు. గురువారం కాకినాడలోని జిల్లా మత్స్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు బలసాడి రంగారావు అధ్యక్షతన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మత్స్య సహకార సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మత్స్యశాఖ డిఎఫ్ఓ కే.కరుణాకర్‌రావు, స్టేట్ ఫిషర్ మెన్ సొసైటీ కన్వీనర్ అంపోలు సత్యనారాయణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నెయిలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేడపాడు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చేపల వ్యాపారం చేసుకునే మత్స్యకారులకు వాహనంతోపాటు ఐస్ బాక్స్ బదులుగా హీరో హెూండా, ఐస్ బాక్సలను 75% సబ్సిడీపై మంజూరు చేయాలని కోరారు. సముద్ర జలాల్లో కాకుండా వేరే చోట్ల వేట చేసుకునే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో భృతి ఇవ్వాలని సూచించారు. కాకినాడ ఫిషింగ్ హార్బర్లో ఆప్కాబ్ బంకును జిల్లా మత్స్య సహకార సంఘానికి ఇచ్చేలా తీర్మానం చేశారు. ఇంకా మత్స్యకార నాయకులు సూచించిన అంశాలపై చర్చించారు.

## అభివృద్ధి పనుల పరిశీలన



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం అల్లవరం సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్‌సి) హాస్పిటల్ నందు ప్రజలు ఎప్పటి నుంచో చూస్తున్న, కూటమి ప్రభుత్వం ద్వారా రూ.35 లక్షలతో చేపడుతున్న రహదారి మరియు డ్రైన్ అభివృద్ధి పనులను గురువారం డిఈ పి.ఎస్.రాజ్ కుమార్, డా.సరోజ, టిడిపి మండల అధ్యక్షులు దొందుకూరి సత్తిబాబు, బండిగుప్తాపు సత్తిబాబు, అల్లవరం మండల జనసేన పార్టీ నాయకులు కంకిపాటి వీరబాబు, కూటమి గ్రామ కమిటీ అధ్యక్షులు మామిడిశెట్టి రాజు, కంకిపాటి సుబ్బారావు, నడింపల్లి సూరిబాబు రాజు, కూటమి నాయకులు పరిశీలించారు.

## ఢిల్లీలో ప్రదర్శనకు వెదురు, తాటాకు ఉత్పత్తులు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు తయారు చేసిన వెదురు, తాటాకు ఉత్పత్తులు ఢిల్లీలో ప్రదర్శనకు పంపడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం గురువారం తెలిపారు. వెదురు, తాటాకులతో తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులకు ఢిల్లీ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో గురువారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ రాష్ట్రపతి భవన్‌లో భారతదేశ సాంస్కృతిక వైవిధ్యానికి సంబంధించిన వేడుకలు నిర్వహిస్తున్న సందర్భంగా గిరిజనులను ఢిల్లీ పంపినట్టు తెలిపారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో వివిద్ కా అమృత్ మహెూత్సవ్ ఈనెల 6వ తేదీ నుండి 9 వ తేదీ వరకు జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాల్లో పలు మంత్రిత్వ శాఖలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయన్నారు. ఈ మహెూత్సవానికి రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని వెలుగు నుండి గిరిజన కళాకారులు కుంజం నాగమ్మ, కారం విజయ కుమారి, కుర్ల చిరంజీవి రెడ్డి రాష్ట్రపతి భవన్ లో జరిగే ఈ కార్యక్రమానికి హాజరయ్యారని ఆయన తెలిపారు. తాటాకుల ఉత్పత్తులు, వెదురుతో తయారుచేసిన వివిధ రకాల ఉత్పత్తులు రాష్ట్రపతి భవన్‌లో ప్రదర్శనకు ఉంచడం జరిగిందని, అదేవిధంగా ఇలాంటి కార్యక్రమం ద్వారా ఏజెన్సీలో గిరిజన ఉత్పత్తులను జాతీయ స్థాయి లో ప్రమోట్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన యువతీ యువకులకు తాటాకులు, వెదురుతో వివిధ రకాల ఉత్పత్తులు తయారికి ప్రోత్సాహం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పరిశ్రమలు కర్మాగారాల పట్ల అవగాహన కల్పించట కొరకు మోతుగూడెంలోని ఎపి జన్‌కో విద్యుత్ తయారీ కేంద్రానికి వెల్లినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్శనకు సమన్వయ కర్తగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ విద్యార్థులకు విద్యుత్ తయారీ విధానంపై అవగాహన కల్పించారు. ఎపి జెన్‌కో ఇంజనీర్లు విద్యార్థులను విద్యుత్ ఉత్పత్తి కేంద్రం లోనికి తీసికువెళ్లి తయారీలోని వివిధ దశలను, విద్యుత్ సరఫరా మార్గాలను కూలంకుషంగా వివరించారు.

తరువాత విద్యార్థిని విద్యార్థులు పోర్ భే జలాశయం మరియు పొల్లూరు జలపాతం సందర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యస్.అప్పనమ్మ, కె.శైలజ జి.హరతి, యన్.రమేష్, యం.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను మోదీ అంబానీ అదానీలకు దోచుపెడుతున్నారు

- సమాజాన్ని మార్చడమే కమ్యూనిస్ట్ పార్టీ లక్ష్యం
- ప్రజాస్వామ్య విప్లవం రావాలి - సామాజిక న్యాయం జరగాలి
- దేశానికి ఆర్ ఎస్ ఎస్ ప్రమాదకారి
- సంపద అందరికి అందాలి- రెండవరోజు వర్క్ షాపులో వక్తలు




**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** సమాజంలో మార్పు తీసుకు వచ్చేందుకు కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మాజీ కమ్యూనిజం ఎడిటర్ ఎంసి వెంకటేశ్వర్లు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో జరుగుతున్న సిపిఐ జిల్లా కార్యకర్తల వర్కషాపులో ఆయన మాట్లాడారు.మూడు రోజుల శిక్షణా తరగతుల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం కులం, వర్గ, సామాజిక న్యాయం అనే అంశంపై ఆయన మాట్లాడారు. ఈ వర్కుషాపుకు సిపిఐ జాతయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనిజ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాక మధు శిణా తరగతులను పర్యవేక్షించారు. ఈ క్లాస్ కు ప్రజానాట్య మండలి అధ్య క్షులు ముప్పన కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నేటి సమాజంలో నూటికి ఎనభ్కై శాతం మంది తమ రెక్కలపై ఆధారపడి జీవిస్తున్నారని, సంపద కొందరి చేతుల్లోనే ఉండిపోయిందన్నారు భారత కమ్యూనిస్టు పార్టీలో పని చేసే వారికి కొంత అవగహాన ఇండాల్సిన అవసరం ఉందన్నారు.ఒక్కక్క సామాజీక వర్గంలోనూ అనేక కులాలు ఉన్నాయని గుర్తు చేసారు.దేశంలో శ్రమ చేసే వారికి గౌరవ ఉవ్వడంతో పాటు సంపదలో వాటా ఇవ్వాలన్నారు.భారత దేశంలో మొదట కులాలు లేవని,అయితే ఆర్యుల రాకతో చేసే పనిని బట్టి కులాలు ఏర్పడ్డాయ న్నారు.దేశంలో ఉన్న ద్రావిడులను ఆర్యులు పధకం ప్రకారం దెబ్బకొట్టి వర్ణాలుగా విభజించారని, ఆతరువాత కులాలు ఏర్పడ్డాయన్నారు.కార్మిక సిద్ధాంత కలిగిన కమ్యూనిస్ట్ పార్టీ బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటుందన్నారు.ఎస్.సి, బిసి, ఎస్.టి, పేదలు రాజ్యాధికా రానికి చేరువకావాలన్నారు.ఆయా వర్గాలలో రాజకీయ చ్కైతన్యం నింపి, నూతన సమాజ నిర్మాణానికి కమ్యూనిజం కృషి చేస్తుందన్నారు. యువ తకు ఉపాధికల్పించడంలో పభుత్వాలు విఫలమవుతున్నా యన్నారు. సమాజంలో ఆరు శాతం ఉన్న అగ్రవర్ణ కులాలు పాలన చేస్తున్నాయని, మిగిలిన 94 శాతం కులాలు పాలితులుగా ఉండిపోతున్నారని వెంకటేశ ్వర్లు పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు, జగన్‌లు రెండు సామాజి వర్గాలకు రాష్ట్ర సంపదను దోచి పెడితే, ప్రధాని మోడీ అంబాని, ఆధానిలకు దోచుపెడుతున్నాడని విమర్శించారు. పేదల కు చిన్న చిన్న పధకాలతో అరకొర నిధులు ఇస్తూ మొత్తం దేశ సంపదనలో 98 శాతం పెట్టుబడి దారులకు దారా దతం చేస్తున్నారని,అన్నారు. ప్రజల్లో చ్కైతన్యం కలిగి ప్రభుత్వాలను నిలదీయాలని పిలుపు నిచ్చారు.ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు కమ్యూనిస్టు ఉద్యమాల వలనేని ఇది ప్రజల్లోకి తీసుకు వెళ్ళాల్సిన భాధ్యత ప్రతీ కమ్యూనిస్టుపై ఉందన్నారు. భారత దేశంలో కుల సంఘాలు లేని కులం ఒక్కటి కూడా లేదని పేర్కొ న్నారు.ఎటు చూసిన కులం ఉందని అన్నారు.కులం , మతం పునాదులు గా నేటి పాలకులు రాజకీయాలు మార్చేసారని, ఇది సరైన విధానం కాదన్నారు. దీనికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుం దన్నారు.సోషలిజం ద్వారానే ఈసమాజానికి మేలు జరుగుతుందన్నారు .ప్రజాస్వామ్య విప్లవం ద్వారానే సమానత్వం, సోషలిజం సాధ్యమవుత ాయని అన్నారు.ధనిక, పేద అనేది కర్మ సిద్ధాంతం ద్వారా వచ్చింది కాద న్నారు.అసలు కర్మ సిద్ధాంతం వాస్తవం కాదన్నారు.కులం శ్రమ విభజన ద్వారా వచ్చిందన్నారు.దీనికి మూలాలు వర్ణాలు,వర్గాలు, జాతులు అని గుర్తు చేసారు.మనిషి పుట్టినప్పుడు కులాలు లేవన్నారు. 40 వేల సంవత్సరాల క్రితం ఆధునిక మానవుడు వచ్చాక కులాలు వచ్చాయ న్నారు.అయితే లక్ష సంవత్సరాల క్రితం మానవుడు ఉన్నాడని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఐదు వేల సంవత్సరాల క్రితం సింధూ నగరికత వచ్చిందని,ప్రాచీన కాలంలో మానవుడు ఆహార సేకరణతోనే జీవించాడని, అసలు పంటలు లేవన్నారు.అస్సాం, మేఘాలయ, త్రిపుర వంటి రాష్ట్రాల ప్రజలు జపాన్ ప్రజల పోలికలు ఉంటాయన్నారు. ద్రావిడులు ధక్షిణాది రాష్ట్రాల వారని, ఆర్యులు ఇతర ప్రాంతాల నుండి వచ్చారని అన్నారు.వ్యవసాయం తెలిసిన మన దేశ ద్రవిడులను ఆర్యులు బానిసలుగా మార్చారని, తొలి రెండు వర్గాల మధ్య యుద్దాలు జరిగితే ఆయుద్దాల్లో ఓడిపోయిన ద్రవిడులను బానిసలుగా మార్చారని అన్నారు.శ్రమను యుద్దాల్లో ఓడిపోయిన వారిని శూద్రులుగా చిత్రీకరిం చారని అన్నారు. వర్ణవ్యవస్ధలో క్షత్రియ,బ్రాహ్మణ, వైశ్య ,శూద్రు లుగా నాలుగా విభాగాలుగా విభజించారని చెప్పారు.పనిముట్లు వాడకం మొద లు పెట్టిన తరువాత ప్రజలు సంచార జీవనం నుండి స్దిర జీవనం ఏర్పా టు చేసుకున్నారని అన్నారు. హిందు మతం కులాన్ని పుట్టించిం దని, ప్రస్తుతం హిందూ మత పాలన సాగుతుందన్నారు. రాజ్యాంగం ప్రకారం కులం, మతం లేకుండా అంద`రికి సమాన అవకాశాలు సమానత్వం ఇవ్వాలన్నారు.వర్గ పోరాటాల తనే పెట్టుబడిదారులను ఎదుర్కొనవచ్చు అన్నారు.సీపీఐ చరిత్ర ఉద్యమాలు అనే అంశంపై ఏఐటీ యూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు మాట్లాడారు దీనికి ఏఐటీ యూసీ నాయకులు జి ఏ రామారావు అధ్యక్షత వహించారు చలసాని రామారావు మాట్లాడుతూ కొత్త సైద్దాంతిక పోరాటం జగరాలి. దేశంలో కులం, మతం, ప్రాంతాల వారీగా పాలన జరుగుతుందని, దీనిని అరికట్టేందుకు కొత్త శ్కెతాందితిక పోరాటం చెయ్యాల్సి అవసరం వచ్చి ందని కమ్యూనిజం సిద్ధాంత పత్రిక ఎడిటర్ చలసాని రామరావు పిలుపు నిచ్చారు.తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యకర్తల మూడు రోజుల వర్కుషాపు జరుగుతుంది.రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా సిపిఐ వందేళ్ళ ఉద్యమ చరిత్ర అనే అంశంపై రామారావు మాట్లాడారు.బిజెపి చేస్తోన్న అరాజక పాలనకు కమ్యూనిజమే ప్రత్యామ్నాయం అని ఆయన అన్నారు.వందేళ్ళ ఉద్యమ చరిత్రలో అనేక అనుభవాలు చూసిందన్నారు. పేద ప్రజల రక్షణే ద్వేయంగా కమ్యూనిజం నడుస్తోంన్నారు.ప్రస్తుత పాలకులపై పోరాడాలంటే ప్రతీ కార్యకర్త సైతాంతిక పోరాటం చెయ్యాలని పిలుపు నిచ్చారు. ఆర్ ఎస్ ఎస్ చరిత్ర దాని పరిణామాలు అనే అంశంపై ప్రొఫెసర్ కె రాజశేఖర్ మాట్లాడారు. ఈ క్లాసుకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు అధ్యక్షత వహించారు కె రాజశేఖర్ మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ పుట్టినప్పుడే మాకు కమ్యూనిస్ట్ లు ప్రధాన శత్రువులని చెప్పారని అన్నారు దేశంలో ప్రజలను కులం, మతం పేరుతో విభజించి రాజకీయ లబ్ధికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు ఈ దేశానికి ఆర్ ఎస్ ఎస్ చాలా ప్రమాదకారి అని అన్నారు. ఈ సమావేశములో సీపీఐ నగర కార్యదర్శి వి కొండల రావు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీనువాస్, కె జ్యోతి రాజు, చింతల పూడి సునీల్, సప్పు రమణ, టీ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి

- జిల్లా వ్యాప్తంగా 960 కెమెరాలు ఏర్పాటు - జిల్లా ఎస్పీ కృష్ణారావు



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా 960 సిసి కెమెరాలను ప్రజల సహకారంతో అమర్చడం జరిగిందని డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణరావు అన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా కొత్తపేట డిఎస్పీ కార్యాలయాన్ని గురువారం పరిశీలించారు.ఈ తనిఖీల్లో భాగంగా రికార్డుల పరిశీలించారు.విచారణలు కూడా నిబంధనలకు అనుగుణంగానే జరుగుతున్నాయని,క్రైమ్ రేటింగ్ అదుపులో ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.మూడు సంవత్సరాల కేసులను సమీక్షిం చారు.కేసు పరంగా తగు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్ర జల సహకారంతో మరికొన్ని సిసి కేమెరాలను అమార్చే ఏర్పాటు చేస్తు న్నామన్నారు.దానివల్ల కొన్ని కేసులు కూడా పరిష్కరించడం జరిగిందని తెలియజేసారు. నేరస్థుల నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి నేరస్థుల యొక్క వెలి ముద్రలు,ఫోటోలు తీసుకుని అప్లోడ్ చేయడం జరుగుతుంది.రాత్రి సమయాల్లో ఎవరైనా అనుమానంగా కనిపిస్తే మొబై ల్ కనెక్ట్ పరికరం ద్వారా నేరం చేయకముందే పట్టు కోవడం జరుగు తుందని అన్నారు. కొత్తపేట డివిజన్ పరిధిలో పండగల నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అందరూ బాగా కష్టపడి మంచిపేరు తీసుకువచ్చారు. జిల్లాలో సిబ్బంది కొరత ఉందని ఇటీవలే కొత్తగా శిక్షణ పూర్తిచేసు కున్నారు.త్వరలోనే ఎక్కువ సిబ్బంది జిల్లాకి వచ్చే విధంగా కృషి చేస్తా నని అన్నారు. వాప ాన దారులు నిబంధనలు పాటించి హెల్మెట్ ధరించాలని సూచించారు. చలనాలు పాత విధానంలోనే అమలవు తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట డిఎస్పీ సుంకర మురళి మోహన్,శిక్షణ డిఎస్పీ ప్రదీప్తి, సి.ఐలు విద్యా సాగర్,శేఖర్ బాబు,భీమరాజులు పాల్గొన్నారు.

## 10న మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

- కమీషనర్ పద్మావతి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల 10వ తేదిన ఉదయం 11 గంటలకు, మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సి పల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన నిర్వవిాంచబడునని, కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొననున్నారని, కమీషనర్ తెలిపారు. కావున పురపాలక సంఘ వివిధ శాఖల విభాగాధిపతులు విధిగా హాజరు కావాలని, కమీషనర్ తెలిపారు.

## ఇంటర్ ఫస్టియర్ మ్యాథ్స్ బోటనీ, సివిక్స్ పరీక్షలు ప్రశాంతం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి ఏపీ గురుకుల బాలికల కళాశాల నందు గురువారం నిర్వహించిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎగ్జామ్ చీఫ్ సూపర్డెంట్ సంతోషికుమారి తెలిపారు. వివిధ కళాశాల నుండి గణితం, బోటనీ, సివిక్స్ పరీక్షలు 341 మంది విద్యార్థులు వ్రాయాల్సి ఉండగా 325 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 16 మంది గైర్ హాజర యినట్లు ఆమె తెలిపారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వరుపుల



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా శంకుస్థాపన చేశారు. గురువారం ఏలేశ్వరం నగర పంచాయతీలో నాలుగు కోట్ల రూపా యలతో డిగ్రీ కళాశాలలో చేపట్టనున్న అదనపు గదుల నిర్మాణం నకు శంకుస్థాపన చేశారు. నగర పంచాయతీ పరిధిలో మురుగు కాలవల్లో పేరుకుపోయిన చెత్తను, మురుగును తొలగించే కార్యక్ర మం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నగర పంచాయతీ పరి ధిలో సిసి రోడ్ల నిర్మాణం కోసం, అలాగే నగర పంచాయతీ ప్రధాన రహదారిలో ఎల్ఈడి లైట్స్ ఏర్పాటు కోసం శంకుస్థాపన కార్య క్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే సత్య ప్రభ మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్ళ వైఎస్ఆర్సిపి పాలనలో నియోజవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోక అన్ని రంగా లలో వెనకబడిపోయిందని అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. అభివృద్ధి , సంక్షేమం సమాంతరంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తు ందని అన్నారు. నియోజకవర్గంలో సమస్యలను ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి, నిధులు తీసుకు రావడం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తు న్నానని ఆమె వెల్లడించారు.నియోజవర్గ సమస్య లను ముఖ్యమంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్లినప్పుడు వారు సానుకూ లంగా స్పందించి, వెంటనే సమస్య పరిష్కారానికి సహకరిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం బాధ్యులు వరుపుల తమ్మయ్య బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ అలమండ సత్యవతి, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహణ కమిటీ రద్దు

- జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత పరచాలి
- అధికారులతో కూడిన కొత్త పరిపాలన కమిటీ ఏర్పాటు
- రెడ్ క్రాస్ సభ్యుల నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి
- జిల్లాలో రెడ్ క్రాస్ వాలంటీర్ల యాక్టివిటీ పెంచాలి
- కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖలోని కార్యనిర్వాహక కార్యకర్తలు మరియు మరికొందరు కమిటీ సభ్యుల రాజీనామా కారణంగా, తదనుగుణంగా, జిల్లా శాఖ పనితీరు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, తూర్పుగోదావరి జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ యొక్క ప్రస్తుత నిర్వహణ కమిటీ మొత్తాన్ని రద్దు చెయ్యడం జరిగిందిని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొనడం జరిగింది. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కొత్తగా నియమించిన ప్రత్యేక అధికారి , జిల్లా శాఖ అధికారులు, క్రియాశీలక సభ్యురాలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తూర్పు గోదావరి జిల్లా రానున్న రోజుల్లో చేపట్టవలసిన కార్యక్రమాలు నిర్వహించడంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత పరచాలని స్పష్టం చేశారు. ప్రతి నెలా ఒక కార్యక్రమం ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పేర్కొన్నారు.

జిల్లాలో బ్లడ్ బ్యాంక్ కోసం ప్రతిపాదన లు పంపాలని, ఇందుకు సంబంధించి అన్ని విధాలుగా జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా యూనిట్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించే క్రమంలో సభ్యుల నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. జిల్లాలో రెడ్ క్రాస్ వాలంటీర్లు యాక్టివిటీ పెంచాలని, ప్రతి నెలా ఏదో ఒక మంచి కార్యక్రమం చేపట్టి అందులో ప్రజలలో రెడ్ క్రాస్ సొసైటీ పట్ల ఆసక్తిని కలిగించే విధంగా అడుగులు వేయాలని ఆదేశించారు. సరియైన అవగాహన కల్పించక పోవడం వల్ల మరణాలు సంభవించడం దురదృష్టకరమన్నారు. వాటిని అధిగమించే ప్రయత్నంలో భాగంగా సీపీఆర్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించాల్సి ఉంటుందన్నారు.

ఓల్డ్ ఏజ్ హెూమ్, జిల్లాలో అధికారులతో కూడిన రెడ్ క్రాస్ నూతన కమిటీ ఎర్పాటు చేశామని పి ఐ పి స్పెషల్ కలక్టర్ ఎస్ సరళా వందనం ప్రత్యేక అధికారి గా, డి ఆర్ డి ఎ పిడి ప్రత్యేక అధికారి సహాయకులు గా, రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత పరిచే బాధ్యతలు , కలక్టరేట్ పరిపాలన అధికారి ఆర్థిక సంబంధ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించాలన్నారు.

తూర్పుగోదావరి జిల్లా క్రియాశీల రెడ్‌క్రాస్ సభ్యురాలు డాక్టర్ మహాలక్ష్మి సమన్వయ చేసుకునే బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ కలెక్టర్ /రెడ్ క్రాస్ సొసైటీ ప్రత్యేక అధికారి ఎస్ సరళా వందనం, జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామమూర్తి, డి ఆర్ డి ఏ పి డి ఎన్ వి ఎస్ మూర్తి, కలెక్టరేట్ ఏవో ఎండి అలీ, క్రియాశీలక సభ్యురాలు డాక్టర్ మహాలక్ష్మి, రెడ్ క్రాస్ యాక్టివిస్ పి రాంబాబు పి నాగ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మహిళా దినోత్సవం జయప్రదం చేయండి

- ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహిళ కమిటీ

**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీదేవిపేట పాఠశాల ఆవరణలో ఆదివాసీ మహిళా ఉపాధ్యాయుల సమావేశాని గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మహిళ అధ్యక్షురాలు ఎస్.గంగాభవాని మాట్లాడుతూ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎటపాక మండలం కేంద్రంలో మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ మహిళా సిబ్బంది, రెవెన్యూ మహిళా సిబ్బంది, వెలుగు మహిళలు ప్రజా ప్రతినిధులు, మహిళామణులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో



పద్దం పుల్లమ్మ, పాయల తులసి, తుర్రం రజిని, శీలం విజయ కుమారి, గొంది రాధ, పోడియం కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పై క్షేత్ర స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశాలు జారీ చేస్తూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఈసారి మరింత విభిన్నంగా స్టేక్ హెూల్డర్స్ శాఖల పరిశ్రమల, డిఆర్‌డిఎ, మెప్మా ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామిక వేత్తలతో విజయగాథాలు, ఆర్థిక చేకూర్పు కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందన్నారు.

పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల రక్షణ, భద్రతా ప్రమాణాలు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం ఈ మొత్తం కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమన్వయం చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజక వర్గ మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహిం చాలని ఆదేశిం చారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలు ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకుని వెళ్లడం ముఖ్యం అన్నారు. ఈ వేడుకల్లో ప్రతిభ కనబరిచిన, ఉత్తమ మహిళలను ఆయా వేడుకలు నిర్వహించే వేదిక లపై సన్మానించడం జరగాలని, ఇందుకు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవడం ముఖ్యం అన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలని సూచించారు. వేడుకలు నిర్వహించే వేదిక వద్ద స్టాల్స్, అవగాహన కల్పించే బ్యానర్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన మహిళా క్రీడాకారుల , పారిశ్రామిక వేత్తల సన్మాన కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ కుమారి , పిడి డీఆర్డీఏ ఎన్వివిఎస్ మూర్తీ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రమణీయం ఆత్రేయపురం లక్ష్మీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం

- హనుమత్ వాహన సేవలో కొలువు దీరిన స్వామివారు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురంలో వేంచేసియున్న మహాగణపతి, భక్త ఆంజనేయ, జ్ఞాన సరస్వతి సహిత లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవరోజు స్వామివారి కళ్యాణం, వాహన సేవ అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలన్నీ గోవింద నామస్మరణతో మారుమోగాయి. కళ్యాణ క్రతువులో భాగంగా కన్యాదానం, సూత్ర యజ్ఞోపవేద ధారణ, తలంబ్రాలు తదితర కార్యక్రమాలను పండితులు ఖండవల్లి సూర్యనారాయణ చార్యులు, సుదర్శనం, సూర్య, పురుషోత్తమ, సత్యసాయి ఆధ్వర్యంలో అర్చకులు రమణీయంగా జరిపించారు. స్వామివారికి ఆలయ శాశ్వత ధర్మకర్త పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు దంపతులు, మేనేజర్ గోరింట వినయ్ కుమార్ రాజు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. రాత్రి హనుమద్వాహన సేవ, బాణాసంచా కాల్పుల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించి పులకించారు. ఈ కార్యక్రమాలలో సినీ నటులు రవితేజ తల్లి భూపతిరాజు రాజ్యలక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వేగవంతంగా ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణ పనులు

- రాబోయే 50 రోజుల్లో నిర్మాణం పూర్తి
- గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు వెల్లడి



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** అల్లవరం మండలం యెంట్రుకోన గ్రామపంచాయతీ పరిధిలో కల్వగట్టున ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణం పనులు గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు త్వరగతిన వేగవంతం చేయిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం వాటర్ ట్యాంక్ ర్యాఫ్ట్ లేవుల్లో ఉంది అని, రాబోయే 50 రోజుల్లో ట్యాంక్ నిర్మాణం పూర్తవుతుందని, ఈ ట్యాంక్ వలన కాల్వగట్టు ఏరియా, యీటివా రిపాలెం, పాలమూరువారిపేట ప్రజలకు నీరు సప్లై జరుగుతుందని గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు తెలియజేశారు.

# ఎం.విజయరాజుకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎం.విజయరాజు సిద్ధాంత వ్యాసం "ఏ డీప్ లెర్నింగ్ బేస్డ్ అర్బీన్ ప్లాంట్ సర్వైవల్ అండ్ ఫార్మర్ లైఫ్ రిస్క్ సస్టైన్ స్టడీ ఆన్ క్లౌడ్ ప్లాట్‌ఫార్మ్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. ఎం.విజయరాజు తన సిద్ధాంత వ్యాసాన్ని విజయవాడలోని ధనేకుల కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.ఏ.సుధీర్‌బాబు మరియు విశాఖపట్నంలోని గాయత్రీ విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.పి.కృష్ణ సుబ్బారావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# పన్నుల వసూలే లక్ష్యంగా కాకినాడ నగరపాలక సంస్థ అధికారుల అడుగులు









**కాకినాడ, మేజర్ న్యూస్ :** పన్నుల వసూలే లక్ష్యంగా నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి పాత బకాయిల మొత్తాన్ని రాబట్టాలని నిర్ణయించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఈ నెలాఖరు నాటికి పన్ను బకాయిలు వసూలు చేసి తీరాల్సిందేనని కమిషనర్ భావన ఆదేశించడంతో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, రెవెన్యూ ఉన్నతాధికారులు పన్నుల వసూలుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కుళాయిలు కట్ చేయడం, ఖాళీ స్థలాల వద్ద జప్తు చేస్తామంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో అద్దెలు చెల్లించని షాపును సీజ్ చేయడం వంటి చర్యలు చేపడుతున్నారు. ఆస్తి పన్నుకు సంబంధించి పాత బకాయిలు రూ.ఐదు కోట్లు, ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి రూ.8.8 కోట్లు, మొత్తం రూ.13.8 కోట్ల బకాయిలు వసూలు కావలి. అలాగే ఖాళీ స్థలాలపై పన్నులు రూ.2.5 కోట్లు, మంచినీటి కుళాయి పన్నులకు సంబంధించి మొత్తం 7.5 కోట్లు రావలసి ఉందని డిప్యూటీ కమిషనర్ మనోహర్ తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సులలో దుకాణాలను అద్దెకు తీసుకున్నవారి నుంచి రూ.90 లక్షల మేర బకాయిలు రావాలని వెల్లడించారు. ఈ మార్చి నెలాఖరునాటికి అనుకున్న లక్ష్యం పూర్తి చేసేలా ప్రతి వార్డులో నోడల్ ఆఫీసర్, అడ్మిన్, సెక్రటరీలను అప్రమత్తం చేస్తున్నట్టు డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్ తెలిపారు. వారు తమ పరిధిలోని డివిజన్లలో బకాయిదారుల ఇళ్లకు వెళ్లడం.. వారికి నోటీసులు ఇవ్వడం.. వాటికి వారు స్పందించకపోతే.. ఆ ఇంటికి సంబంధించిన మంచినీటి సరఫరా కుళాయిని కట్ చేయడం, అలాగే ఖాళీ స్థలాలు(వేకెంట్ ల్యాండ్) పన్నులు చెల్లించని వారి స్థలాల వద్ద "ఖాళీ స్థలం పన్ను చెలించకపోవడం వల్ల స్థలం జప్తు చేయబడును" అంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సులలో అద్దె చెల్లించని వారి దుకాణాలను సీజ్ చేస్తున్నామని, న్యాయపరమైన నోటీసులు జారీ చేయిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు కాకినాడ నగరంలో సుమారు 200 వరకు కుళాయిల కనెక్షన్లు కట్ చేసినట్టు అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ తెలిపారు. అలాగే వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ చెల్లించని సుమారు 15 ఖాళీ స్థలాల వద్ద జప్తు హెచ్చరిక బ్యానర్లు ఏర్పాటు చేసినట్టు ఆయన వెల్లడించారు. ఇంకా సుమారు 150 ఖాళీ స్థలాల వద్ద ఇలాంటి బ్యానర్లు ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఇక మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుల్లో అద్దె చెల్లించని సుమారు 11 దుకాణాలను సీజ్ చేసినట్టు డిప్యూటీ కమిషనర్ మనోహర్ వెల్లడించారు. ప్రజలకు పన్ను చెల్లింపులపై అవగాహన కల్పిస్తున్నారు. పన్నులు చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలు.. పన్ను చెల్లించకపోవడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తున్నారు. బకాయిదారులకు ఐవీఆర్ఎస్, ఎస్ఎంఎస్ విధానంలోనూ ఎప్పటికప్పుడు సమాచారం చేరవేస్తున్నామని వెల్లడించారు. అలాగే డిజిటల్ క్యాంపైనింగ్ కూడా నిర్వహిస్తున్నామన్నారు.

# అన్నింటా ముందుండాలి

### - ధవళేశ్వరం సిఐ టి.గణేష్

### - ఘనంగా డ్రీమ్స్ క్రీడోత్సవం



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** విద్యార్థులు విద్యతోపాటు అన్నింటా ముందుండాలని ధవళేశ్వరం సిఐ టి గణేష్ పేర్కొన్నారు. ధవళేశ్వరం డ్రీమ్స్ స్కూల్ ఆవరణలో గురువారం జరిగిన డ్రీమ్స్ క్రీడోత్సవ్-2025 బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ధవళేశ్వరం సిఐ టి గణేష్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. విజేతలకు ఆయన బహుమతులను ప్రధానం చేశారు..ఈ సందర్భంగా ధవళేశ్వరం సిఐ టి గణేష్ మాట్లాడుతూ క్రీడలతో ఒత్తిడి దూరం అవుతుందన్నారు గ్రామీణ వాతావరణంలో కార్పొరేట్‌కు దీటుగా సాధారణ ఫీజులకే విద్యను అందిస్తూ డ్రీమ్స్ అన్నింటా అగ్రస్థానానికి చేరుకోవడం అభినందనీయమన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా కూడా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చని వివరించారు. అన్నింటా రాణించి గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యతోపాటు క్రీడలకు ప్రాముఖ్యతను ఇస్తున్న డ్రీమ్స్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం డ్రీమ్స్ క్రీడోత్సవ్-2025 లో క్రికెట్, రన్నింగ్ ,త్రో బాల్, కబడ్డీ తదితర క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్, కరస్పాండెంట్ అంగర రమేష్, ప్రిన్సిపాల్స్ వి సంధ్యా కుమారి, జి విమలా రోజి, ఎన్ దీపిక, కె లలితా దేవి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రాంట్ గ్రామానికి వంతులవారీగా సాగునీరు అందించేందుకు చర్యలు





### - రైతులు సద్వినియోగం చేసుకోవాలన్న జిల్లా కలెక్టర్

**కాకినాడ/తాళ్ళరేవు, మేజర్ న్యూస్ :** తాళ్ళరేపు మండలం పి.మల్లవరం పంచాయతీలో గల గ్రాంటు గ్రామంలో వరి పొలాలకు సాగునీరు ఎద్దడి గురించి తన దృష్టికి వచ్చిందని, గ్రాంట్ గ్రామానికి సాగునీరు అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తాళ్లరేవు మండలంలోని పి.మల్లవరం పంచాయతీ పరిధిలోని గ్రాంట్ గ్రామానికి వంతులవారీగా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఆ నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నీటిని ఎగువన ఉన్న రైతులు ఎవరైనా ఇంజన్లు, మోటార్లతో తోడినా, అక్రమంగా దారి మళ్లించినా, కాలువలకు గండ్లు కొట్టినా వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు విధులకు ఆటంకం కలిగించినా, బెదిరించినా, వారిని అరెస్టు చేసి జైల్లో వేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

గ్రాంటు గ్రామానికి వెళ్లే నీరును ఎవరైనా అక్రమంగా వినియోగించినా, ఇంజనులతో తోడినా, దారి మళ్లించినా, కాలువలకు గండ్లు కొట్టినా నేరుగా కాకినాడ జిల్లా కలెక్టర్ 7993332244 ఫోన్ నెంబర్‌కు వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అట్టి ప్రకటనలో తెలిపారు.

## అన్నవరప్పాడు వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మార్చి 6 వ తేదీ గురువారం ఆలయ హుండీ లెక్కింపు జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు వేలివెన్ను గ్రూపు దేవాలయంల కార్యనిర్వహణాధికారి పివి సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో 43 రోజులకు గాను ఈ రోజు హుండీ లెక్కింపు జరుపగా ప్రధాన హుండీల ద్వారా రూ 4,03,875 లు అన్నదాన హుండీ ద్వారా రూ 8,104 లు వెరసి రూ 4,11,979 లు ఆదాయం సమకూరినది అని ఆలయ కార్య నిర్వహణ అధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. ఈ లెక్కింపులో విదేశీ కరెన్సీ వెండి బంగారము వచ్చి ఉండలేదు అని ఆలయ ఈవో మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితోపాటు గ్రామస్తులు, భక్తులు, దాతలు శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 8 ఆడిషన్స్ మార్చి 9న, మన కాకినాడలో..




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే ఛానల్ జీ తెలుగు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీసి బుల్లితెరపై మెరిసే అవకాశం కల్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న సక్సెస్ఫుల్ షో డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తెలుగురాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 8ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 7 సీజన్‌లనుపూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకుసిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్కి ఆహ్వానిస్తోంది. - డ్రామా జూనియర్స్ సీజన్ 8 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకుఅద్భుత అవకాశం అందిస్తోంది.4 నుంచి 12 సంవత్సరాలవయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోంది జీతెలుగు. మీ పిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకుబాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్తో పాటు చక్కగాపాటలు పాడి అలరించే పిల్లలకోసం ఆన్గ్రౌండ్ ఆడిషన్స్ నిర్వహించనుంది. నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్నపిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోంది. ఈ ఆడిషన్స్ ఆదివారం (మార్చి 9న) రోజు, వర్ణికఏసీ ఫంక్షన్ హాల్, కెనరాబ్యాంక్ ఎదురుగా, సుబ్బయ్య హోటల్ రోడ్, రమ్య హాస్పిటల్ జంక్షన్, కాకినాడ నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించబడతాయి. ఏవైనా సందేహాలు ఉంటే 9032581717 నెంబర్కి కాల్చేయవచ్చు.

# వాడపల్లి వెంకన్న కల్యాణోత్సవాలపై ఆర్డీవో సమీక్ష






ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాల ఏర్పాట్లపై గురువారం కొత్తపేట ఆర్డీఓ శ్రీకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా స్వామివారి దర్శనానికి విచ్చేసిన ఆర్డీవో వేద పండితులు ఆశీర్వచనాలతో స్వామివారి దర్శనం చేసుకున్నారు. స్వామివారి చిత్రపటం బహుకరించారు. అనంతరం ఏప్రియల్ 7 నుండి 13 వరకూ జరిగే కళ్యాణ మహోత్సవాలపై వివిధ శాఖలకు చెందిన అధికారులతో వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో ఆర్డీవో కళ్యాణోత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ తీసుకోవలసిన శానిటేషన్, అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లను సమీక్షించారు. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వాడపల్లి వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాల్లో స్వామివారి దర్శనానికి రానున్న నేపథ్యంలో రావులపాలెం నుండి వాడపల్లి వరకు ఆర్టీసీ బస్ సర్వీసుల నిర్వహణపై సమీక్షించారు. కళ్యాణ మహోత్సవాల సందర్భంగా జరిగే కర్పూర హారతి కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అగ్నిమాపక సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక అధికారులతో సమీక్షించారు. కళ్యాణ అనంతరం గౌతమి గోదావరిలో జరిగే తెప్పోత్సవం కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష చేశారు.

అలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయ శాఖ అధికారులు, పోలీస్, రెవెన్యూ, వివిధ శాఖలకు చెందిన అధికారులు ఏర్పాట్లు గురించి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 7 నుండి 13 వరకు జరిగే వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వివిధ శాఖలకు చెందిన అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్డీఓ ఆయా శాఖలకు చెందిన అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, తహశీల్దార్ టీ.రాజేశ్వరరావు, డిఎల్‌పిఓ రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకట్ రామన్, ఎస్ఐ ఎస్.రాము, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ క్యాంపు

**చింతూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చింతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తులసిపాక పరిధిలో సబ్ సెంటర్ లక్కవరం విలేజ్‌లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. అక్టోబర్ 2024లో పరీక్షలు చేయించినవారికి గురువారం అవసరమైన విద్యార్థులకు కళ్ళ అద్దాలు స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎస్.ఉదయ్ కుమార్ రెడ్డి, కంటి వైద్యుడు కిషోర్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఎస్.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేశామన్నారు. అలాగే ఎండలు ఎక్కువగా ఉండటం వలన విద్యార్థులు ఎండకి ఉండలేరు కావున ప్రతి విద్యార్థి స్కూలుకి వెళ్లే ముందు ప్రతిఒక్కరి దగ్గర వాటర్ బాటిల్ తప్పనిసరిగా ఉండాలి. ఎక్కువగా ఎండలో తిరగరాదు. ఎండలో వెళ్లే ముందు తలకి టోపీగాని గుడ్డ గాని గొడుగు వేసుకొని వెళ్ళవలెను. స్కూల్‌కి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ కూడా అందుబాటులో ఉన్నవి. ఓఆర్ఎస్ ప్యాకెట్ ఒక లీటర్ బాటిల్లో ఒక ప్యాకెట్ కలుపుకొని తాగవలెను అని అన్నారు. నీళ్లు ఎక్కువగా తీసుకోవాలి అని అన్నారు. ఆహారం ఎక్కువగా తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, అలాగే స్కిన్ ఎలర్జీ ఉన్నవారు ఎవరి దుస్తులు వారివే వాడుకోవాలి, ఒకరు వాడుకున్నవి వేరొకరు వాడకూడదు అన్నారు. దుప్పట్లు, టవళ్లు, సబ్బులు వంటివి ఒకరి నుండి ఒకరికి వస్తుందన్నారు. దుస్తులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉతికిన బట్టలు ఆరిన తర్వాత వేసుకోవాలని, తడి బట్టలు వేసుకోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.ఉదయ్ కుమార్ రెడ్డి, ముక్తేశ్వరరావు, హెచ్ఇవో సరోజినీ, హెచ్.వి. కే.గంగరాజు, హెచ్.ఎస్. జయ వెంకటేశ్వరి, ఏఎన్ఎం హెల్త్ అసిస్టెంట్ అంజిబాబు ఈ హెల్త్ క్యాంపులో పాల్గొనడం జరిగింది.

# ఏరియా ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్




రంపచోడవరం, మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు కేంద్ర ప్రభుత్వం రంపచోడవరం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి మంచి గుర్తింపు వచ్చిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం గురువారం తెలిపారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి 20, 21 తేదీల్లో రంపచోడవరం ఏరియా ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ సిస్టం ద్వారా క్వాలిటీ వైద్య సేవలు అందించుచున్నది (ముస్కాన్) ఢిల్లీ నుండి వచ్చిన డాక్టర్ గోపాల్, డాక్టర్ రియాజ్ టీము పరిశీలించడం జరిగింది. ఈ ఆసుపత్రిలో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రోగులకు ఏవిధంగా వైద్య సేవలు అందించుచున్నది ముస్కాన్ టీము ఒక్కొక్కటిగా ఆస్పత్రిలో క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రంపచోడవరం ఏరియా ఆసుపత్రిని నేషనల్ హెల్త్ సిస్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసి సర్టిఫికెట్ పంపడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా నేషనల్ హెల్త్ సిస్టం ప్రోగ్రాం ద్వారా ఎంపిక కాబడిన సర్టిఫికెట్ ను రంపచోడవరం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ శేషారెడ్డి, ఆర్ ఎం వెంకట ఇందిరా, డాక్టర్ ఆదిలక్ష్మి, డాక్టర్ క్రాంతి, డాక్టర్ సుగుణ, డాక్టర్ ప్రేమ్ అదేవిధంగా సిబ్బందికి ప్రాజెక్ట్ అధికారి చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ శేషారెడ్డి మాట్లాడుతూ రంపచోడవరం ఏరియా ఆసుపత్రి ను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయడంలో రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం కృషి ఉందన్నారు. ఈ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వంలో మంచి గుర్తింపు వచ్చిందని, అదేవిధంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పుగోదావరి జిల్లా డిసిహెచ్ఓలు, ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది కృషి వల్ల సర్టిఫికెట్ పొందగలిగామని అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఏజెన్సీలో మారుమూల ప్రాంతాలు నుండి వచ్చిన రోగులకు మంచి వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రికి వచ్చిన ఉత్తమ సర్టిఫికెట్ ఇంకా ఉత్సాహంగా పనిచేసే విధంగా ప్రోత్సాహంగా పనిచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఈ నెల 8న పీ4 సర్వే ప్రారంభం



పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ : ఈ నెల 8వ తేదిన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో పీ4 సర్వేను ప్రారంభిస్తున్నట్లు ఎంపిడిఓ డి.శ్రీలలిత తెలిపారు. ప్రతీ గ్రామంలో ఉన్న హౌస్‌హోల్డ్స్‌లో పేదరికంలో దిగువన ఉన్న 20శాతం కుటుంబాలను వారి యొక్క మౌళిక స్థితిగతులు ఆర్థిక ప్రమాణాలు సంవత్సరానికి 15శాతం పెంచేందుకు నిర్ణయించబడిన 27 రకాల క్వశ్చనేర్ ద్వారా సమాచారం సేకరించడం జరుగుతుందని, ఆమె తెలిపారు. కావున మండలంలోని గ్రామ సచివాలయ ఉద్యోగులందరూ ఈ సర్వేలో పాల్గొని, త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని, ఆమె సూచించారు.

## ప్రభుత్వ నిర్బంధాన్ని ఛేదించిన ఆశాలు

**- విజయవాడ వెళ్తున్న ఆశ కార్యకర్తల అరెస్టు, విడుదల**
**- వేతనాలు పెంచేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం**
**- గౌరవ అధ్యక్షురాలు జి.బేబిరాణి**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు చెల్లించాలని, పని భారం తగ్గించాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడ ఉద్రిక్తతలకు దారితీసింది. రైళ్ల నుండి, బస్సుల నుండి టికెట్లు కొనుగోలు చేసి వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని నిర్బంధించారు. ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా కాకినాడ కలెక్టరేట్ వద్ద ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబీరాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జీ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు గత ఆరు ఏళ్ల నుండి వేతనాలు పెంచలేదని ఇదే సందర్భంలో నిత్యవసర సరుకుల ధరలు కొన్ని వందల శాతం పెరిగితున్నాయని, చాలీచాలని వేతనాలతో కుటుంబాలతో ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. తక్షణం ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆశా కార్యకర్తల శాంతియుత ఆందోళనలను విచ్ఛిన్నం చేయడానికే చర్చలు జరుపుతున్నట్లు నటిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం అంగీకరించిన మినిట్స్ మేరకు గ్రాట్యుటీ, మేటర్నిటీ లీవ్, ఉద్యోగ విరమణ కాలపరిమితి జీవోలను తక్షణం విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పాప, మణి, సత్యవతి, ధనలక్ష్మి, కృపారాణి, పాపయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం 11 గంటల లోపే 'ఉపాధి' పనులు



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఎండలు తీవ్రంగా ఉన్న నేపధ్యంలో ఉపాధి కూలీలు ఉదయం 6 గంటల లోపు పని ప్రదేశాలకు హాజరై 11 గంటలలోపు పని ముగించుకోవాలని ప్రభుత్వం ఆదేశించినట్లు పెద్దాపురం మండల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ జెఇ సతీష్ కుమార్, ఎపిఓ సుధీర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ అవసరమైతే సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల లోపు పని కొనసాగించాలని ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిపారు. పని ప్రదేశాలలో కూలీలకు నీటి వసతి, నీడ షెడ్లు, ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉపాధి కూలీల కోసం ప్రధమ చికిత్స సామాగ్రి, ఓఆర్ఎస్ పాకెట్లు పని ప్రదేశాలలో సిద్ధంగా ఉంచినట్లు వారు తెలిపారు.

# అంబరానంటిన నారీ ఫెస్ట్ సంబరాలు

**– హాజరైన వీసీ ప్రసన్నశ్రీ, కలెక్టర్ ప్రశాంతి**

**– ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**



**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన నారీ ఫెస్ట్ సంబరాలు అంబరాన్ని అంటాయి. గురువారం నారీ ఫెస్ట్ ముగింపు సమావేశాన్ని యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రాగణంతో పాటు అనుబంధ కళాశాలల విద్యార్థులు, స్థానిక మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, కలెక్టర్ పి.ప్రశాంతి, డాక్టర్ పద్మ, కేంద్ర కారాగారం డీఎస్పీ వసంత కుమారి, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.పి.ఉమమహేశ్వరిదేవి హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నారీ ఫెస్ట్ 2025, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల పాటు ఎంతో విజయవంతంగా జరిగాయన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మక హస్తకళలు, పుష్పాలంకరణ, హెల్తీ బేబీ, మామ్మ మనవరాలు వంటి కార్యక్రమాలకు మహిళల నుండి విశేష స్పందన వచ్చిందన్నారు. 'యాక్సిలరేట్ యాక్షన్'. ఇది లింగ సమానత్వం వైపు వేగంగా, మరింత ప్రభావవంతంగా ముందుకు సాగవలసిన ఆవశ్యకత ఉందన్నారు. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం మార్చి 8వ తేదీన ఫిబ్రవరి 1917లో రష్యాలో జరిగిన చారిత్రాత్మక మహిళల సమ్మె జ్ఞాపకార్థం ఐక్యరాజ్యసమితి 1975లో మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. విభజనలతో సంబంధం లేకుండా వివిధ రంగాలలో మహిళల సహకారాన్ని గుర్తించడానికి, ప్రపంచవ్యాప్తంగా మహిళల హక్కుల కోసం వాదిస్తూ సాధికారతను ప్రోత్సహించడానికి మహిళా దినోత్సవాన్ని ఏటా జరుపుకుంటున్నామన్నారు. లింగ వివక్షత లేని సమాజం వైపు అడుగులు వేయాలని, సమానత్వాన్ని ఏర్పరచడంలో సహాయపడాలని, మహిళల్లో అంతర్జాతీయ ఐక్యతను పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. విశ్వవిద్యాలయ పరిధిలోని మహిళల కళలను గుర్తించి ప్రోత్సహిస్తు నిర్వహించిన కార్యక్రమాలను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి మహిళా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ ఉండటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆకాశంలో సగం ఉన్న మహిళలు ఎంత మంది తోటి మహిళలకు సహకరిస్తున్నారు, ప్రోత్సహిస్తున్నారనే విషయాన్ని ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. సమాన హక్కులు కోసం పోరాడుతున్న క్రమంలో తోటి మహిళల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తున్న అనే అంశాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. మంచి విషయాలను చెప్పడం కంటే ఆచరణాత్మకంగా చూపించడం మేలు అని చెప్పారు. కందుకూరి వీరేశలింగం పంతులు మహిళల హక్కుల కోసం చేసిన కృషిని వివరించారు. వంద మాటలు చెప్పడం కంటే ఒక మంచి పని చేయడం మేలని వీరేశలింగం చెప్పిన మాటలు గుర్తు చేశారు. ఎంపవర్మెంట్ గురించి అవగాహన పెంచుకోవాలని, హక్కుల కోసం పోరాటాలు చేయాలని తెలియజేశారు. సమానత్వపు హక్కును నేటి నుండి అలవాటు చేసుకోవడం, ఆత్మవిశ్వాసంతో ముందుగు సాగడం అలవర్చుకోవాలని సూచించారు. నారీ ఫస్ట్ లో భాగంగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. విజయనిర్మల యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో డాడ్ జర్మనీ అంబసీ ఆంటోనిట్ స్టీఫెన్ హాజరై జర్మనీలో ఉన్నత విద్య పరిశోధనలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు సహకార ప్రాజెక్టులు రీసెర్చ్ ఆపర్చునిటీస్ పై అవగాహన కల్పించారు. అలాగే రాపర్తి రామా ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగ ఆధ్వర్యంలో డా.కె.సుబ్బారావు సహకారంతో ప్రాక్టికల్ యోగ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తరువాత అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అలాగే మూడు రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీలల ో విజేతలకు బహుమతులను, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పద్మ విశ్వనాధుల, కేంద్ర కారాగారం డీఎస్పీ వసంత కుమారి, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.పి.ఉమమహేశ్వరిదేవి రాజానగరం ఎం.ఆర్.ఓ. జి.సత్య అనంత లక్ష్మి దేవి, జిల్లా ప్రభుత్వాసుపత్రి పిల్లల వైద్యురాలు ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

# పి4 సర్వే సమర్ధవంతంగా చేపట్టాలి

**– కలక్టర్ పి.ప్రశాంతి**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాను ప్రగతిపథంలో ముందుకు నడిపేందుకు పి4 విధానాన్ని మార్చి 8 నుంచి సమర్ధవంతంగా చేపట్టడం జరుగుతోందని, ఎన్నికల కోడ్ వలన రెండో దశలో జిల్లాలో సర్వే ప్రక్రియా రెండో శనివారం నాడు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియా చేశారు. గురువారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నుంచి పి4పై జిల్లా , డివిజన్ , మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ప్రజల, ప్రభుత్వా, ప్రవేటు భాగస్వామ్యంతో పీ4 కార్యక్రమాన్ని చేపట్టడం కోసం మార్చి 8 నుంచీ క్షేత్ర స్థాయిలో సర్వే ప్రక్రియ చేపట్టవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు . ఎన్నికల నియమావళి మేరకు రెండో దశలో మన జిల్లాలో పి 4 సర్వే చేపట్టడం జరిగిందన్నారు.మార్చి 8 నుంచీ సచివాలయం సిబ్బంది ద్వారా 10 రోజుల కాల వ్యవధిలో సర్వే పూర్తి చెయ్యాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామంలో పేదల్లో పేదలు 20 శాతం మంది, ఆర్థికంగా అభివృద్ధి చెందినా 10 శాతం మందిని సర్వే ప్రక్రియాలో గుర్తించివారి వివరాలునమోదుచెయ్యాల్సి ఉంటుందన్నారు. ఎంపిక విధానంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లిప్తత ధోరణితో వ్యవహరించరాదని కలక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.వ్యవధి తక్కువగా ఉన్నందున ప్రణాళికాబద్ధంగా సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా పీ-4 విధానం ద్వారా పేదలకు ఆర్థిక సాధికారిత చేకూర్చాల్సి ఉందన్నారు. జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మందిని గుర్తించాలని సూచించారు.

ప్రభుత్వం సూచించిన ప్రమాణాల మేరకు సర్వే చేపట్టాలన్నారు. ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, నియోజకవర్గ మండల ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. సర్వే య్నొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కలక్టర్ ప్రశాంతి తెలిపారు. ఇప్పటికే ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ శిక్షణా పూర్తి చేశామన్నారు. విజన్ 2047 లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన 10 ప్రాధాన్యత అంశాలను గుర్తించి తగిన విధంగా కార్యాచరణ ప్రణాళిక అమలు చెయ్యాలని ఆదేశించారు. జిల్లా నోడల్ అధికారిగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, సాంకేతిక పరమైన అంశాలపై డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వ్యవహరిస్తారని తెలిపారు. మార్చి 18 కి సర్వే పూర్తి చేసి, 21 నాటికి గ్రామ సభలో జాబిత ప్రదర్శించాలన్నారు. మార్చి 2%% నాటికి తుది జాబితాను నిర్ధరించాలని పేర్కొన్నారు. మార్చి 30 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా ఖచ్చితత్వం కలిగినా పనితీరును ప్రణాళిక ప్రకారం పూర్తి చెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపివో ఎల్. అప్పల కొండ , డిఎల్డివొ పి.వీణా దేవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాడా కార్యాలయ పనులు పరిశీలించన కలెక్టర్

**– పిఠాపురం అభివృద్ధిలో పరుగులు పెడుతుంది**

**– కలెక్టర్ షన్మోహన్ సగిలి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) తాత్కాలిక భవన ఆధునీకరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అధికారులు ఆదేశించారు. పిఠాపురం మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న పాడా కార్యాలయ పనులను గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. అధికారులతో కలిసి పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిఠాపురం పరిధిలోని ప్రాంతాల అభివృద్ధి చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందన్నారు. పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా ఈ వ్యవస్థను ఏర్పాటు చేసిందని, ఇందుకు ప్రత్యేక అధికారులను నియమించిందని, పాడా అధికారులు పనులు పర్యవేక్షించేందుకుగాను పిఠాపురంలోని మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో పాడా కార్యాలయాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పనులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట పాడా ఇంచార్జ్ పీడీ ఎన్. శ్రీధర్ బాబు, ఏపీడీ పి. వసంత మాధవి, పిఠాపురం కమిషనర్ కనకారావు ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా అంతరాయం



**పెరవలి, మేజర్ న్యూస్ :** మార్చి 7వ తేదీ శుక్రవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు 33/11 కె.వి మల్లేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్నవరపుపాడు, మల్లేశ్వరం, కడిం పాడు, పిట్టలవేమవరం, గ్రామములకు గృహ,వాణిజ్యం మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు 33 కె.వి పెరవలి- మల్లేశ్వరం విద్యుత్ లైన్ నందు క్రొత్త పోల్స్ వేయుట మరియు ట్రీ కటింగ్ నిమిత్తం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ అప్పారావు తెలియజేశారు. కావున సహకరించవలసిందిగా వినియోగదారులను ఆయన కోరారు. వ్యవసాయ 3 ఫేస్ విద్యుత్ ఉదయం 4 గంటల నుండి 6 గంటల వరకు, మధ్యాహ్నం 1 గంట నుండి 6 గంటల వరకు సరఫరాచేయబడును.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో ఫేర్వెల్ పార్టీ



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గురువారం ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఇంచార్జ్ హెచ్ఎం శివ కృష్ణ,ఆధ్వర్యంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు10వ తరగతి విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. విద్యార్థులు బాగా చదువుకొని పరీక్షల్లో మెరిట్‌సాధించి ఉన్నతశిఖరాలను అధిరోహించా లన్నారు. 9,8,7,ఆరవ తరగతి విద్యార్థులు పదవ తరగతివిద్యార్థులకు వీడ్కోలు చెప్పారు.ఈ సందర్భంగా చిన్నార్లు వేసిన డాన్సులు ఆ కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.